ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.14.02.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అస్సాంలోని దిబ్రూఘర్ జిల్లాలో అభివృద్ధి చేసిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ప్రారంభించారు.

2. అనేక సవాళ్లు ఎదురైనప్పటికి గత దశాబ్ద కాలంలో భారత్ అపూర్వమైన అభివృద్ధిని సాధించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

3. పుల్వామా ఉగ్ర దాడిలో అమరులైన సైనికులకు ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ నివాళులర్పించారు.

4. ఐసీసీ పురుషుల T20 ప్రపంచ కప్‌లో భాగంగా కొలంబోలో జరుగుతున్న మ్యాచ్ లో ఐర్లాండ్, ఓమన్ జట్లు తలపడుతున్నాయి.

-----------------------------

**FUR REV. PM-CHABUA AIR BASE**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు అస్సాంలోని దిబ్రూఘర్ జిల్లాలో జాతీయ అత్యవసర ల్యాండింగ్ ఫెసిలిటీని ప్రారంభించారు. అనంతరం మోదీ అక్కడ యుద్ధ విమానాలు, రవాణా విమానాలు, హెలికాప్టర్ల వైమానిక ప్రదర్శనను వీక్షించారు. కాగా అత్యవసర సమయాల్లో సైనిక పౌర విమానాల ల్యాండింగ్ టేకాఫ్ కను సులభతరం చేసేందుకు భారత వైమానిక దళం సమన్వయంతో ఈశాన్య భారతదేశంలో నిర్మించిన తొలి అత్యవసర ల్యాండింగ్ ఫెసిలిటీ ఇది. ఈ కార్యక్రమం అనంతరం ప్రధానమంత్రి ఈ మధ్యాహ్నం గౌహతిలో 5 వేల 450 కోట్ల

రూపాయలకు పైగా విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. గౌహతి ,ఉత్తర గౌహతిలను అనుసంధానిస్తూ బ్రహ్మపుత్ర నదిపై 3,000 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కుమార్ భాస్కర్ వర్మ సేతును ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. అలాగే, పిఎం-ఇబస్ సేవా పథకం కింద దేశంలోని నాలుగు నగరాలకు 225 ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభిస్తారు. గౌహతికి 100 బస్సులు, నాగ్‌పూర్ భావ్‌నగర్‌లకు 50 బస్సులు చండీగఢ్‌కు 25 బస్సులు అందుబాటులోకి వస్తాయి. అనంతరం మోదీ గౌహతిలో బిజెపి కార్యకర్తల బూత్ సమ్మిలన్ ను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

**NSD**

-----------------------------

**PM-ET SUMMIT**

అనేక సవాళ్లు ఎదురైనప్పటికి గత దశాబ్ద కాలంలో భారత్ అపూర్వమైన అభివృద్ధిని సాధించిందని, దేశ ప్రజాస్వామ్యం మరింత బలోపేతమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో జరిగిన ET Now గ్లోబల్ బిజినెస్ సదస్సులో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ... ప్రపంచ మహమ్మారి, ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు, యుద్ధాలు, విచ్ఛిన్నాలతో కేవలం ఒక దశాబ్దంలోనే ప్రపంచం ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని మోదీ అన్నారు. 21వ శతాబ్దపు ఈ దశాబ్దంలో భారత్ సంస్కరణల దిశగా పయనిస్తున్నదని ప్రధాన మంత్రి అన్నారు. పదేళ్ల క్రితం భారత్ 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండగా, ఈనాడు దేశం వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందని ప్రధానమంత్రి అన్నారు.

**S/B – PM MODI**

గతేడాది జన్ విశ్వాస్ చట్టం కింద సముద్ర భద్రత, నౌకా నిర్మాణ పరిశ్రమల్లో తమ ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకువచ్చిందని, ఇంధన భద్రత కోసం శాంతి చట్టాన్ని ప్రవేశపెట్టామని, భారతీయ న్యాయ సంహిత అమలులోకి వచ్చిందని, వక్ఫ్ చట్టంలో

సవరణలు చేశామని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు కొత్తగా వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లును ప్రవేశపెట్టామని ప్రధానమంత్రి తెలియజేశారు.

**NSD**

-----------------------------

**VP - PM - PULWAMA**

2019లో పుల్వామా ఉగ్రవాద దాడిలో ప్రాణాలు అర్పించిన సైన్యానికి ఉప రాష్ట్రపతి సి.పి రాదాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ నివాళులర్పించారు. భద్రతా సిబ్బంది చేసిన ఈ త్యాగం దేశ చరిత్రలో మరువలేనిదని ఉఫ రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. వారి త్యాగం బలమైన భద్రత కలిగిన భారత దేశం నిర్మించాలే స్పూర్తిని ప్రతి పౌరుడికి అందించిందని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. దేశం పట్ల వారు ప్రదర్శించిన అంకితభావం, సంకల్పం, సేవాభావం ఎప్పటికి చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వారి ధైర్యం నుంచి ప్రతి భారతీయుడు స్పూర్తిని పొందాలని మోదీ పిలుపునిచ్చారు.

సరిహద్దు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కృషి చేయాలనే సంకల్పాన్ని వారి సమిష్టి త్యాగం బలపరిచిందని జైశంకర్ అన్నారు.

**NSD**

-----------------------------

**VP - COIMBATORE**

1998 ఫిబ్రవరి 14న కొయంబత్తూర్ లో జరిగిన వరుస బాంబు పేలుళ్ల ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ రోజు నివాళులర్పించారు. భారత దేశ చరిత్రలో ఈ ఘటన చాలా బాధాకరమైనదని, అనేక కుటుంబాలపై తీవ్ర ప్రభాం చూపిందని సామాజిక మాధ్యమ పోస్టులో ఉఫ రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆ పేలుళ్ల ప్రమాదం నుంచి తాను కూడా తృటిలో తప్పించుకున్నానని ఉప రాష్ట్రపతి గుర్తు చేసుకున్నారు. ఉగ్రవాదానికి

వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ శాంతి సామరస్యం జాతీయ సమగ్రతను కాపాడటానికి సమిష్టి సంకల్పాన్ని పునరుద్ఘాటించాలని ఉప రాష్ట్రపతి దేశ ప్రజలను కోరారు.

**NSD**

-----------------------------

**MORN.WORLD LEADERS - INDIA AI SUMMIT**

ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు భారత్ నిర్వహించే ఇండియా-AI ఇంపాక్ట్ సదస్సుకు ఇరవై దేశాల నుండి ప్రపంచ నాయకులు హాజరు కానున్నారు. వీరిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా, స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్ పెరెజ్-కాస్టెజోన్, స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పర్మెలిన్, నెదర్లాండ్స్ ప్రధాన మంత్రి డిక్ స్కూఫ్, యుఎఇ అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, మారిషస్ ప్రధాన మంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గూలం, శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయక, సీషెల్స్ ఉపాధ్యక్షుడు సెబాస్టియన్ పిల్లే, భూటాన్ ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గే ఉన్నారు.బొలీవియా, క్రొయేషియా, ఎస్టోనియా, ఫిన్లాండ్, గ్రీస్, గయానా, కజకిస్తాన్, సెర్బియా, స్లోవేకియా దేశాల నాయకులు కూడా ఈ సదస్సులో పాల్గొంటారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 45 దేశాల నుండి మంత్రివర్గ ప్రతినిధులు, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్, పలు అంతర్జాతీయ సంస్థల సీనియర్ అధికారులు కూడా ఈ సదస్సులో పాల్గొంటారు.

**NSD**

-----------------------------

**VP- SHAH SUSHMA SWARAJ TRIBUTE**

మాజీ విదేశాంగ మంత్రి సుష్మ స్వరాజ్ జయంతి సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాళులర్పించారు. సుష్మ స్వరాజ్ అసాధారణ నాయకురాలని, ప్రజా సేవకురాలని ఉఫ రాష్ట్రపతి అన్నారు. దేశం పట్ల సుష్మ స్వరాజ్ అంకితభావం,

అద్భుతమైన పార్లమెంటరీ వారసత్వం, మానవీయ దౌత్యం దేశ ప్రజలకు స్ఫూర్తినందిస్తుందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

సుష్మ స్వరాజ్ ప్రజా సంక్షేమాన్ని తమ జీవిత ధ్యేయంగా కృషి చేసిన గొప్ప నాయకురాలని సామాజిక మాధ్యమ పోస్టులో అమిత్ షా పేర్కొన్నారు. జాతీయ ప్రయోజ అంశాల్లో తాను నిర్భయమైన వైఖరితో ముందుకు సాగేవారని అని గుర్తు చేసుకున్నారు. దేశం, సంస్కృతి, భాష, విదేశాంగ విధానాలు, మహిళా సాధికారతకు సుష్మ స్వరాజ్ చేసిన కృషి దేశ ప్రజలకు స్ఫూర్తనిస్తుందని అమిత్ షా చెప్పారు.

**NSD**

-----------------------------

**SHE BOX-CONFERENCE:**

'కార్యస్థలాల్లో మహిళల భద్రతపై జాతీయ సదస్సు (SHe-Box)'ను మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ రోజు న్యూఢిల్లీలో నిర్వహించనుంది. అన్ని రంగాల్లో మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన వేధింపుల రహిత పని వాతావరణం కల్పించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యం. అలాగే 2013 నాటి 'పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం పరిష్కారం చట్టం (POSH Act)' అమలును బలోపేతం చేసే మార్గాల గురించి కూడా ఈ సదస్సులో చర్చిస్తారు. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణ దేవి, రాష్ట్ర మంత్రి సావిత్రి ఠాకూర్తో పాటు కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల సీనియర్ ప్రభుత్వ అధికారులు ఈ సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా జాతీయ కార్యస్థల భద్రత ప్రతిజ్ఞ కూడా నిర్వహిస్తారు. కాగా మంత్రిత్వ శాఖ 2024 ఆగస్టులో SHe-Box పోర్టల్‌ను ప్రారంభించింది. మహిళలు ఫిర్యాదు చేసేందుకు వినియోగదారులకు అనుకూలమైన, బహుభాషా సింగిల్-విండో వేదికను కూడా రూపొందించారు.

**NSD**

-----------------------------

**PM-TARIQ**

బంగ్లాదేశ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్మన్ తారిక్ రెహమాన్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. బంగ్లాదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి రెహమాన్ చేస్తున్న ప్రయత్నానికి తన మద్దతును తెలియజేస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు కలిగిన పొరుగు దేశాల ప్రజల మధ్య శాంతి, పురోగతి, శ్రేయస్సు కోసం తాము నిబద్ధత కలిగి ఉంటామని మోదీ పునరుద్ఘాటించారు.

**NSD**

-----------------------------

**T20 WORLD CUP**

ఐసిసి T20 ప్రపంచ కప్‌లో భాగంగా కొలంబోలో జరుగుతున్న మ్యాచ్ లో ఐర్లాండ్, ఒమన్ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచిన ఓమన్ బౌలింగ్ ఎంచుకుంది. కడపటి వార్తలు అందేసరికి ఐర్లాండ్ 17 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 167 పరుగులతో ఆడుతోంది. కాగా ఈ మధ్యాహ్నం కోల్ కతా లో జరిగే గ్రూప్ సి మ్యాచ్ లో ఇంగ్లాండ్, స్కాట్లాండ్ తో తలపడుతుంది. ఈ సాయంత్రం అహ్మదాబాద్‌లో జరిగే మ్యాచ్లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో తలపడుతుంది.

**NSD**

-----------------------------

**DUBAI-INDIAN ATHLETES**

అబుదాబి లో నిన్న జరిగిన ఓపెన్ మాస్టర్స్ పురుషుల హామర్ త్రో పోటీల్లో భారత అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. 30 ప్లస్ విభాగంలో భారత్ కు చెందిన కిషోరకుమార్ చంద్రిరా మోహన్ స్వర్ణం, మహ్మద్ అన్సార్ కాంస్య పథకాలు సాధించారు. 37.92 మీటర్ల విజేత త్రోతో కిషోరకుమార్ అగ్రస్థానంలో , మొహమ్మద్ అన్సర్ మూడవ స్థానంలో నిలిచారు.

**NSD**

-----------------------------

**NEELAM DP-I 14.02.2026**

**VP- SUSHMA SWARAJ TRIBUTE**

Vice President C P Radhakrishnan today paid tributes to the former External Affairs Minister Sushma Swaraj on her birth anniversary. In a social media post, the Vice President said that Sushma Swaraj was an exceptional leader and compassionate public servant. Mr Radhakrishnan said that her dedication to the nation, outstanding parliamentary legacy, and humane diplomacy continue to inspire millions. He added that she will always be remembered with deep respect and gratitude.

**<><>SUPARNA/ISHANI/1040 HRS**

**MK DP-I 14.02.2026**

**SHAH - SUSHMA SWARAJ**

Home Minister Amit Shah today paid tributes to former External Affairs Minister Sushma Swaraj on her birth anniversary. In a social media post, he said that Sushma Swaraj made public welfare the mission of her life and she was known for her fearless stance on matters of national interest. Mr Shah added that Sushma Swaraj's work on the nation, culture, language, foreign policy, and women empowerment will continue to inspire the citizens for decades.

**<><>SAMARTH/0909HRS**

**MK MP-I 14.02.2026**

**VP - COIMBATORE**

Vice President C P Radhakrishnan today paid homage to the lives lost in the tragic Coimbatore serial bomb blasts of 14 February 1998. In a social media post, he called the incident a painful chapter in India's history that left deep scars on countless families. Mr Radhakrishnan said that he had a narrow escape in one of those blasts, adding that those dreadful moments, of struggling to save the injured and rushing the critically injured to hospitals, remain the most painful periods of his life.

The Vice President further expressed solidarity with the families who suffered loss in the incident. He also urged the citizens to reaffirm the collective resolve to stand united against terrorism and to uphold peace, harmony, and national integrity.

**<><>SAMARTH/0817HRS**

**NEELAM::LAXMI DP-I**
**14.02.2026**
**NEW PM-CHABUA AIR BASE**

Prime Minister Narendra Modi today inaugurated the Emergency Landing Facility on Moran Bypass, developed along a national highway in Dibrugarh district of Assam. The Prime Minister, who is on a day-long visit to Assam, landed at the Emergency Landing Facility this morning. The Prime Minister also witnessed the aerial display of Fighters, Transport aircrafts and Helicopters in which Indian Air Force's Sukhoi Su-30MKI, Rafale, AN-31, Tajesh and Advance Light Helicopters performed. The Emergency Landing Facility is the first of its kind in Northeast India designed and constructed in coordination with the Indian Air Force to support landing and take-off of military and civil aircraft during emergencies.

The Prime Minister departed from Dibrugarh to Guwahati from the Emergency Landing Facility. In Guwahati the Prime Minister will inaugurate and flag off various projects worth more than Rs 5,450 crore in Guwahati. The Prime Minister will inaugurate Kumar Bhaskar Varma Setu across River Brahmaputra connecting Guwahati and North Guwahati built at a cost of Rupees 3,000 crore. After the bridge inauguration, the Prime Minister will proceed to Lachit Ghat, a nearby area to virtually inaugurate the temporary campus of IIM Guwahati and the National Data Centre for North Eastern Region at Amingaon in Kamrup district.

In addition, the Prime Minister will flag off 225 electric buses under the PM-eBus Sewa Scheme for four cities of India. 100 buses for Guwahati, 50 each for Nagpur and Bhavnagar and 25 buses for Chandigarh. Later today, the Prime Minister will address a Booth Sanmilan of BJP workers in Guwahati. The Prime Minister is scheduled to depart for New Delhi later in the evening, concluding his day long Assam visit.

**<><><>AMINUL HAQUE JWADDER/GUWAHATI/MAIL/1149 HRS.**

**MK DP-I 14.02.2026**
**VP PM - PULWAMA**

Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi today paid homage to the brave personnel who laid down their lives in the Pulwama terror attack of 2019. In a social media post, the Vice President

said that that the supreme sacrifice of the security personnel will forever remain etched in the country’s memory.He added that their sacrifice continues to inspire every citizen to work towards building a strong and secure India.

In another social media post, Prime Minister Narendra Modi said that that the devotion, resolve and service to the nation of the personnel will remain etched forever in collective consciousness of the citizens. The Prime Minister also emphasized that every Indian draws strength from their enduring courage.

**<><>SAMARTH/00910HRS**

**NEELAM DP-II 14.02.2026**

**CRICKET T 20 WORLD CUP**

In the ICC Men's T20 World Cup, Ireland were _________ for __________in ________ overs against Oman in the group B match in Colombo, when the reports last came in. Earlier Oman won the toss and opted to field. While in a group C match England will be up against Scotland in Kolkata at 3 PM and in group D, New Zealand will face South Africa in Ahmedabad from 7 this evening.

Earlier, United States of America defeated Netherlands by 93 runs in the Group A clash at MA Chidambaram Stadium in Chennai, yesterday. While in another match United Arab Emirates defeated Canada by 5 wickets in Delhi, and Zimbawe outclassed Australia by 23 runs in a thrilling encounter in Colombo.

**NANDINI/NET/1057 HRS**

**NEELAM DP-I 14.02.2026**

**JAISHANKAR - PULWAMA**

External Affairs Minister Dr S Jaishankar has paid tribute to the jawans who laid down their lives in Pulwama terror attack of 2019. In his message, Dr Jaishankar said their sacrifice strengthens the resolve to pursue zero tolerance against cross-border terrorism.

**<><>Suparna/1051 hrs**

**NEELAM** **DP-I** **14.02.2026**

**PM-TARIQ**

Prime Minister Narendra Modi spoke to Bangladesh Nationalist Party chairman Tarique Rahman and congratulated him on the remarkable victory in the Bangladesh elections, yesterday. In a social media post, Mr Modi said he conveyed his best wishes and support in Mr Rahman's endeavour to fulfil the aspirations of the people of Bangladesh. Prime Minister Modi said that as two close neighbours with deep-rooted historical and cultural ties, he reaffirmed India’s continued commitment to the peace, progress, and prosperity of people of both nations.

**<><>CB/Suparna/Pallavi/1121 hrs**

**SHE BOX-CONFERENCE**

Ministry of Women and Child Development will organise a ‘National Conference on Safety of Women at Workplace, (SHe-Box) at Vigyan Bhawan in New Delhi tomorrow. The Conference aims to create safe, dignified, and harassment-free workplaces for all women across sectors, and to strengthen the implementation of the Sexual Harassment of Women at Workplace (Prevention, Prohibition and Redressal) Act, 2013. Union Women and Child Development Minister Annpurna Devi, Minister of State Savitri Thakur and senior government officials from Central Ministries, departments, States and Union Territories will join the conference. A National Workplace Safety Pledge will also be administered on the occasion. The Ministry launched the SHe-Box portal in August 2024 as a secure, user-friendly, multilingual single-window platform with strict confidentiality, allowing online complaint filing, automatic forwarding to the concerned Internal or Local Committee, and real-time tracking to enhance transparency and accountability for assisting the stakeholders for effective implementation of the POSH Act. The portal serves as a resource hub, enabling workplaces to upload compliance-related information, including committee details, annual reports, and awareness and training initiatives.